# 7

## అత్తగారూ ఆవు పేడా....!

ఈ సంవత్సరం పంట పండాల్సినంత పండకపోగా చాలా తక్కువ పండడం మా అత్తగారికి చాలా ఆందోళన కలిగించింది. దీనికి కారణం ఏమిటో తక్షణం కనుక్కోడానికి పంట వ్యవహారం చూసే గోపాల్‌ని పిల్చారు.

గోపాల్ వచ్చి ఆమెముందు నిలబడ్డాడు'.,.ఏమిట్రా!, ఈ సంవత్సరం పంట యింత తక్కువ పండింది! యిట్లా ఎన్నడూ జరగలేదే! కారణం!....'

గోపాల్ గొంతు సర్దుకుని, 'అదేనండీ అమ్మగారూ! ఎరువులేదు పొలానికి....ఎరువు సాల్లా.... అసలు కారణం అదీ....'

'ఎందుకు చాల్లేదురా! ప్రతి ఏటా తోట్లో ఎరువు చాలక బయట కొని వేస్తున్నాంగదా!'

'కొనేవాళ్ళం అమ్మగారూ! కాని పోయిన సంవత్సరం ఈ సంవత్సరం కొన్లా.'

'పోయిన సంవత్సరం సుమారుగా పండింది గదరా! మరి ఎరువు వెయ్యలేదంటావేం!'

'అవునమ్మా! పోయిన సంవత్సరం పంట అంతకు ముందు వేసిన ఎరువుల సారం కాస్తో కూస్తో వుండి సుమారుగా పండింది. రెండో పంట నువ్వులేశాం. మిగిలిన కాస్త సారం నువ్వు పంట లాగేసింది.... ఈసారి ఈ పంటకి మన తోట్లో ఎరువు కొద్దిగా వుంటే ఏశాను—బయట కొందామంటే దొరకలేదు....'

'బయట దొరక్కపోవడ మేమిట్రా మనకి మామూలుగా ఎరువులమ్మేవాళ్ళేమైనారు?'

'వాళ్ళేం కాలేదమ్మా! ఉన్నారు....కానీ ఎరువు లేదు వాళ్ళదగ్గిర....

మా అత్తగారికి వోర్పు నశించింది....'

'ఎందుకు లేదూ! అది చెప్పు!....'

'పచ్చిపేడకే డిమాండ్‌గా వుందమ్మగారూ!'

'అంటే పచ్చిపేడే పొలాలకు వేస్తున్నారా!....'

'పొలాలకి కాదమ్మా పోష్టర్లకి....'

'పోష్టర్లేమిట్రా!'

'సినీమాపోష్టర్లమ్మగారూ!'

'సినిమావాళ్ళకి పేడెందుకురా!....'

'వాళ్ళ కక్కర్లేదమ్మా!....ఆళ్ళ మొఖాలకి....'

'ఏమిటీ! వాళ్ళ మొఖాలకి పేడ కావాలా....'

'అయ్యో పెద్దమ్మగారూ! మీ కర్థంగాదేంటీ? బయట రోడ్లమీద గోడల కంటించే సినిమా పోస్టర్లల్లోఆళ్ళ మొఖాల మీద జనం పేడముద్దలే గదమ్మా ఏస్తుంటారు!'

'ఓహో! అదేనా! మొన్న నేను గుడికివెళ్ళివస్తూ చూశా! గోడలమీద ఏవో సినిమా పోష్టర్లు. వాటినిండా

మద్దలు ముద్దలుగా మొఖాలు కనబడకుండా వుంటే యిప్ప డొచ్చే సినిమాల్లాగే ఆ పోస్టర్లూ అట్లా కొత్తతరహాల్లో వేశారేమో అనుకున్నా.... అయితే అదంతా పేడన్నమాట!'

అవునమ్మా! ఆ పోస్టర్లమీదెయ్యడానికే పేడ బంగా రంలా కొనుక్కుపోతున్నారు!....'

'అట్లా కొనుక్కొని వెళ్ళి వేస్తారట్రా! పేడ!'

'అవునమ్మా! మామూలుగా ఎరువుకి మనం తక్కు విస్తాం. అళ్ళు పేడకే ఎక్కువ డబ్బిస్తామంటే అమ్మ కేం జేస్తారూ! అసలు యిన్ని గొడ్ల పేడ కింత అని కాంట్రాక్టే తీసుకెళ్తావుంటే!....'

'హారి వీళ్ళ అఘాయిత్యం కూలా!.... పేడ కంత గిరాకీ పెరిగిందా!....'

'అవునమ్మాంటేనూ!—సినిమా యిడుదలయిందంటే పేడకి డిమేండ్ అన్నమాటే! ఈరోజు వో సినిమా యిడుద లయిందంటే దాని పోస్టర్లేస్తారు గదా! మర్నాడే మరొక సినిమా యిడుదలవుతుందనుకోండి! ఆ సినిమా పోస్టర్లు ముందేసిన పోస్టర్లమీద అంటిస్తారు అర్ధరాత్రేళ....!'

'అట్లాగా! అయితే మొదటివాడు కడుపు మండదూ!'

'మండుద్ది! అందుకే పేడ రెడీగా పెట్టుకోనుంటా డుగా!.... అసలు జనంలో రెండుభాగాలున్నారు.... ఒకవైపో ళ్ళకి ఒక ఆక్టరంటే యిష్టం....యింకోవైపోళ్ళకి యింకో ఆక్టరంటే యిష్టం....యీవైపోళ్ళు అవైపు ఆక్టర్ మొఖం మీద పేడముద్దలెస్తే ఆవైపోళ్ళు యీవైపు ఆక్టర్‌మీద పేడముద్ద లేస్తారు....'

'అబ్బో! అబ్బో! ఎంత పేడ! ఎంత పేడ!.... మా చిన్నప్పుడు మావూర్లో కాముని పండగ చేసేవాళ్ళు. దాన్నే ఉత్తరాదివాళ్ళు హోళీ అంటారు.... ఏదో పిండిలో రంగులు గలిసి ఒకళ్ల మొఖాలికి ఒకళ్ళు పూసుకొనేవారు అది జూశాను గాని యిదెక్కడా చూళ్లేదు. యిదేదో పేడహోళీలాగే వుంది.'

'యింతెందుకమ్మా! మన ఎదురింటి అహమ్మదు గొడ్లు పెట్టుకొని పాల వ్యాపారం చేస్తున్నాడుగదా! యీ రెండే ళ్లల్లో పేడ అమ్మిన డబ్బుతో మరి అయిదు గొడ్లు కొన్నాడు....'

అవురా! హావురా! పేడకి యింత దశ పడుతుందని కల్లోగూడా అనుకోలేదురా! అందుకే మన పనిమనిషి పిడకల వ్యాపారం మానేసింది! పేడ దొరక్కనే కావోలు!'

'యింకేం పిడకలమ్మా! పోస్టర్లమీద పడ్డ పేడ కాస్త ఎండంగానే ఎవరికక్కనిపించింది వాళ్లు ఒల్చుకొని పోతా వున్నారు పొయిలోకి—మిగిలిన పోష్టరు కాగితాలు ఆవులూ, మేకలూ గోడలమీదినించి లాగి తినేసిపోతున్నయ్...'

శ్రీరామచంద్రా! ఆ సినిమావాళ్లు ఏంపాపం చేశారో! ఏ అమ్మగన్నబిడ్డలో పాపం వాళ్ళమొఖాలమీద అట్లా పేడ వేసీ, మేకలుతినీ, హాయ్యోయ్యో!....'

'ఏమైనా సినిమావోళ్ళు శానా పుణ్యం జేశారు గదమ్మా! ఆళ్ళ ఫోటోలు పెట్టుకొని దేవుళ్ళమాదిరిగా పామర జనం చూస్తావున్నారే!....దాని కేమంటారు!....'

'అనేదానికేముందిరా! జమా ఖర్చుల్లాగే దేనికదే! వాళ్ళు పూర్వజన్మలో, చేసిన పుణ్యం అట్లా దేవుళ్లలా....

ప్రజలు కొల్చేటు చేస్తోంది.... అలాగే పూర్వజన్మలో చేసి
పాపం యిట్లా వాళ్ళ మొఖాలమీద పేడ ముద్దలు వేయిస్తు
మేకల్చేత, పీకిస్తోంది!—అన్నట్లు పేడంటే గుర్తొచ్చింది.
అసలు సంగతి మర్చిపోయినావ్ రేపో మాపో మళ్ళీ పొల
దున్ని వేరుసెనగ వెయ్యా లన్నాను గదరా! ఎరువు సంగ
ఏం జేస్తావ్! ఏమీ చెయ్యకపోతే యీసారి బొత్తిగా ప
డేట్టు లేదే!....'

'అదేనమ్మా ఆలోచిస్తావున్నా! - యిక ఎక్కడ
దొరక్కపోతే బండికట్టుకో నెళ్లి అయినకాడికీ ఆ సినిమ
పోష్టర్లమీద ఎండిన పేడముద్దలే లాక్కొచ్చేస్తా! -' అ
గోపాల్ అంటూండగా,

'హోరిపిడుగా! వీడెవడో గట్టివాడే దొరికాడే! - పో
సంగీతాన్ని ఎరువుగా ఉపయోగించి పండిద్దాం కక్కా! అంటూ
వరెండలో చెప్పులు విడిచి లోపలికొచ్చాడు మా అ
గారితో చిన్నప్పుడు చదువుకున్న తట్టాచార్లగారి మనవడు
శ్రీపాదం....

'ఒరే! పాదం! ఎన్నాళ్ల కెన్నాళ్ళకి కనిపించావ్‌రా!
యిదేనా రావడం అంతా బాగున్నారా!'

'ఆ! ఈ వూర్లో నాదో చిన్నకచేరీ వుంది. అట్లాగే
మిమ్మల్నీచూసి వెళ్లచ్చనీ వచ్చాను -'

'అట్లాగా! అయితే బాగా పట్టుదలగా సంగీతం సాధ
కం చేశావన్నమాట!....నువ్వు చిన్నప్పట్నుంచీ సంగీతం
పిచ్చితో చదువు వెనకబడేశావని మీ తాత చెప్తూండేవాడు -
మొత్తానికి కచేరీలు చేసేదాకా వచ్చావన్నమాట?.... భేష్!

'ఎక్కడికి పోయ్యారు?' - అన్నాడు గుండె గతుక్కుమన్న శ్రీపాదం వెల వెల బోతూ.

'ఎక్కడికన్నా పోతే బాధే లేదు!.... మొదట ఒకాయన్ని పెట్టారు. బాగా విద్వాంసుడు!.... పాఠాలు మొదలు పెట్టాడు. పాపం!.... వారం కూడా కాలేదు. సైకిల్లోవస్తూ లారీకింద పడ్డాడు!.... రెండో ఆయన కూడా మంచి పాటకుడే! నెల రోజులు చెప్పారో లేదో టి.బి. వచ్చి మదనపల్లెకు వెళ్ళిపోయారు. మళ్ళీ రాలా!.... మూడో ఆయన, దానికి సంగీతం చెప్పడానికి బయల్దేరి వస్తూండగా బస్సు కింద పడ్డాడు పాపం!.... నాలుగో ఆయన చెప్పడం మొదలెట్టి నెల రోజులు కూడా తిరక్కుండానే ఒకరోజు గుండె ఆగి ఆస్పత్రిలో పోయాడు.'

అని అత్తగారు చెప్తూంటే శ్రీపాదం మొఖంలో కత్తి వేటుకు నెత్తురుచుక్క లేదు!.... ఒళ్ళంతా చెమటలుపట్టి భయంతో బిగుసుకుపోయాడు కుర్చీలో....

'అన్నట్లు మాటల్లో మర్చేపోయాను. కాళ్ళు కడుక్కోరా వెళ్ళి! భోంచేద్దువు గాని! శ్రీలక్ష్మి వచ్చే వేళయింది.'

'అబ్బే నాకిప్పుడు ఆకల్లేదు. యిప్పుడే టిఫిన్ తిన్నాను వస్తూ వస్తూ దార్లో.... అన్నట్లు మర్చిపోయాను అర్జెంట్‌గా వో ఫ్రెండ్‌ని చూడాలి. వస్తానని చెప్పా.... వెళ్లాలి....' అంటూ వెనక భూతాలు తరుముతున్నంత గాభరాగా శ్రీపాదం సంచి తీసుకుని గేటువేపు పరుగెత్తాడు.... మళ్ళీ శ్రీపాదం కనిపిస్తే ఒట్టు!

---